శ్రీ లలితా సహస్రనామ ప్రతిపద –(సౌభాగ్య భాస్కర వ్యాఖ్య ఆధారంగా) .

(ప్రతి నామానికి సామూహికంగా చెప్పే విశేషార్థాలు కాకుండా, ఆ నామములోని పదాలను విడగొట్టి ప్రతిపదానికి అర్థం చెప్పే పదసేవ)

1. **శ్రీమాతా**

శ్రీ = శోభగల, మాతా = తల్లి

2. శ్రీమహారాజ్ఞీ

శ్రీ = శోభతోకూడిన, మహా = గొప్పదగు, రాజ్ఞీ = రాణి

3. శ్రీమత్సింహాసనేశ్వరీ

శ్రీమత్ = లక్ష్మిగల, సింహాసన = సింహాసనమునకు, ఈశ్వరీ = ప్రభువురాలు

4. చిదగ్నికుండసంభూతా

చిత్ = చైతన్యమనెడు, అగ్నికుండ = అగ్నికుండమునుండి, సంభూతా = పుట్టినది

5. దేవకార్యసముద్యతా

దేవ = దేవతలయొక్క, కార్య = కార్యములకై, సముద్యతా = ఆవిర్భవించినది

6. ఉద్యద్భానుసహస్రాభా

ఉద్యత్ = ఉదయించుచున్న, భానుసహస్ర = వేయి సూర్యులయొక్క, ఆభా = కాంతివంటి కాంతి కలది

7. చతుర్బాహు సమన్వితా

చతుః = నాలుగయిన, బాహు = చేతులతో, సమన్వితా = కూడినది

8. రాగస్వరూపపాశాఢ్యా

రాగ = అనురాగమనెడు, స్వరూప = స్వరూపముగల, పాశ = పాశముతో, ఆఢ్యా = ఒప్పుచున్నది

9. క్రోధాకారాంకుశోజ్జ్వలా

క్రోధ = ద్వేషమనెడు, ఆకార = సవిషయక జ్ఞానమనెడు, అంకుశ = అంకుశముచే, ఉజ్జ్వలా = ప్రకాశించుచున్నది.

10. మనోరూపేక్షుకోదండా

మనః = మనస్సనెడు, రూప = స్వరూపముగల, ఇక్షు = చెఱకుగడయను, కోదండా = ధనుస్సు కలది

11. పంచతన్మాత్రసాయకా

పంచ = అయిదగు, తన్మాత్ర = శబ్ద, స్పర్శ, రూప, రస, గంధములు, సాయకా = బాణములుగా కలది

12. నిజారుణ ప్రభాపూర మజ్జద్బహ్మాండ మండలా

నిజ = తనయొక్క, అరుణ = ఎఱ్ఱని, ప్రభా = కాంతులయొక్క, పూర = ప్రవాహమున, మజ్జత్ = మునుగుచున్న, బ్రహ్మాండ మండలా = బ్రహ్మాండముల సముదాయము కలది

13. చంపకాశోకపున్నాగ సౌగంధిక లసత్కచా

చంపక = సంపంగి, అశోక = అశోక, పున్నాగ = సురపొన్న, సౌగంధిక = సౌగంధిక పుష్పములచేతను, లసత్ = ప్రకాశించుచున్న, కచా = జుట్టు కలది

14. కురువిందమణిశ్రేణీ కనత్కోటీర మండితా

కురువిందమణి = పద్మరాగమణులయొక్క, శ్రేణీ = పంక్తిచేత, కనత్ = ప్రకాశించుచున్న, కోటీర = కిరీటముచే, మండితా = అలంకరింపబడినది.

15. అష్టమీచంద్రవిభ్రాజదలికస్థల శోభితా

అష్టమీ = అష్టమి తిథియందలి, చంద్ర = చంద్రునివలె, విభ్రాజత్ = ప్రకాశించుచున్న, అలికస్థల = నుదిటి ప్రదేశముచే, శోభితా = ప్రకాశించుచున్నది

16. ముఖచంద్ర కలంకాభ మృగనాభి విశేషకా

ముఖ = ముఖమనెడు, చంద్ర = చంద్రునియొక్క, కలంక = కలంకముతో, ఆభ = సమానమైన, మృగనాభి = కస్తూరియొక్క, విశేషకా = బొట్టు కలది

17. వదనస్మరమాంగల్య గృహతోరణ చిల్లికా

వదన = ముఖమనెడు, స్మర = మన్మధుని, మాంగల్యగృహ = శుభము కొరకయిన గృహము యొక్క, తోరణ = తోరణమనెడు, చిల్లికా = కనుబొమ్మలు కలది

18. వక్త్రలక్ష్మీపరీవాహ చలన్మీనాభ లోచనా

వక్త్ర = ముఖముయొక్క, లక్ష్మీ = కాంతియనెడు, పరీవాహ = జలప్రవాహములో, చలత్ = కదులుచున్న, మీన = చేపలతో, ఆభ = సమానమగు, లోచనా = నేత్రములు కలది

19. నవచంపక పుష్పాభ నాసాదండ విరాజితా

నవ = అప్పుడే వికసించిన, చంపకపుష్ప = సంపంగిపూవుతో, ఆభ = సమానమగు, నాసాదండ = ముక్కు దూలముతో, విరాజితా = ప్రకాశించుచున్నది

20. తారాకాంతి తిరస్కారి నాసాభరణ భాసురా

తారా = శుక్ర, అంగారక నక్షత్రములయొక్క, కాంతి = కాంతిని, తిరస్కారి = జయించుచున్న, నాసాభరణ = అడ్డబాసచే, భాసురా = ప్రకాశించుచున్నది

21. కదంబమంజరీక్లప్త కర్ణపూర మనోహరా

కదంబ = కడిమిపూలయొక్క, మంజరీ = గుత్తిచే, క్లప్త = కల్పింపబడిన, కర్ణపూర = చెవిపై నుంచుకొను ఆభరణముచే, మనోహరా = అందమైనది

22. తాటంకయుగళీభూత తపనోడుప మండలా

తాటంక = చెవిదుద్దులయొక్క, యుగళీభూత = జంటగానయిన, తపన = సూర్యునియొక్క, ఉడుప = చంద్రునియొక్క, మండలా = బింబములు కలది

23. పద్మరాగశిలాదర్శ పరిభావి కపోలభూః

పద్మరాగశిలా = పద్మరాగమాణిక్యమనెడు, ఆదర్శ = అద్దమును, పరిభావి = తిరస్కరించు, కపోల = చెక్కిళ్ళయొక్క, భూః = ప్రదేశము కలది

24. నవవిద్రుమ బింబశ్రీ న్యక్కారి రదనచ్ఛదా

నవ = క్రొత్తదయిన, విద్రుమ = పగడములయొక్క, బింబ = దొండపండ్లయొక్క, శ్రీ = శోభను, న్యక్కారి = తిరస్కరించు, రదనచ్ఛదా = పెదవులు కలది

25. శుద్ధవిద్యాంకురాకార ద్విజపంక్తి ద్వయోజ్జ్వలా

శుద్ధవిద్యా = శ్రీవిద్యయొక్క, అంకుర = అంకురములయొక్క, ఆకార = స్వరూపముకల, ద్విజ = దంతములయొక్క, పంక్తిద్వయ = రెండు వరుసలచే, ఉజ్జ్వలా = ప్రకాశించుచున్నది

26. కర్పూరవీటికామోద సమాకర్షిదిగంతరా

కర్పూరవీటికా = కర్పూరతాంబూలముయొక్క, ఆమోద = పరిమళమును, సమాకర్షి = గ్రహించుచున్న, దిక్ = దిక్కులనెడు, అంతరా = ఆవరణము కలది

27. నిజసంలాప మాధుర్య వినిర్భర్త్సిత కచ్ఛపీ

నిజ = తనయొక్క, సంలాప = మాటలయొక్క, మాధుర్య = మధురత్వముచే, వినిర్భర్త్సిత = మిక్కిలి తిరస్కరింపబడిన, కచ్ఛపీ = వీణ కలది

28. మందస్మిత ప్రభాపూర మజ్జత్కామేశ మానసా

మంద = మందమయిన, స్మిత = చిరునవ్వుయొక్క, ప్రభాపూర = కాంతి ప్రవాహమందు, మజ్జత్ = మునుగుచున్న, కామేశ = రాజరాజేశ్వరునియొక్క, మానసా = మనస్సు కలది

29. అనాకలిత సాదృశ్య చిబుకశ్రీ విరాజితా

అనాకలిత = పొందబడని, సాదృశ్య = పోలికగల, చిబుక = గడ్డముయొక్క, శ్రీ = శోభచే, విరాజితా = ప్రకాశించుచున్నది

30.కామేశబద్ధ మాంగల్యసూత్ర శోభిత కంధరా

కామేశ = పరమశివునిచే, బద్ధ = కట్టబడిన, మాంగల్యసూత్ర = మంగళసూత్రముచే, శోభిత = ప్రకాశించు, కంధరా = మెడ కలది

31. కనకాంగద కేయూర కమనీయ భుజాన్వితా

కనక = బంగారమే, అంగద = శరీరముగాగల, కేయూర = భుజకీర్తులచే, కమనీయ = అందమైన, భుజ = భుజములతో, అన్వితా = కూడినది

32.రత్న గ్రైవేయ చింతాకలోలముక్తా ఫలాన్వితా

రత్న = రత్నములతో చెక్కబడిన, గ్రైవేయ = మెడలో ధరించు, చింతాక = చింతాకు ఆభరణములతోను, లోల = కదలుచున్న, ముక్తాఫల = హారములుగానున్న ముత్యములతోను, అన్వితా = కూడినది

33. కామేశ్వర ప్రేమరత్నమణి ప్రతిపణస్తనీ

కామేశ్వర = కామేశ్వరునియొక్క, ప్రేమ = ప్రేమయనెడు, రత్నమణి = ఉత్తమ మాణిక్యమునకు, ప్రతిపణ = అమ్మిన ద్రవ్యముగా నయిన, స్తనీ = స్తనములు కలది

34.నాభ్యాలవాల రోమాలి లతాఫల కుచద్వయీ

నాభి = బొడ్డు అనెడు, ఆలవాల = పాదునందలి, రోమాలి = రోమముల సముదాయమనేడు, లతా = తీగకు, ఫల = ఫలములుగానయిన, కుచ = స్తనముల, ద్వయీ = జంట కలది

35.లక్ష్యరోమ లతాధారతా సమున్నేయ మధ్యమా

లక్ష్య = కనిపించుచున్న, రోమలతా = తీగవలెనున్న రోమములయొక్క ఆధారతా = ఆధారత్వముచే, సమున్నేయ = ఊహింపదగిన, మధ్యమా = నడుము కలది.

36.స్తనభారదలన్మధ్య పట్టబంధ వలిత్రయీ

స్తన = స్తనములయొక్క భార = బరువుచేత, దలత్ = ఛేదింపబడుచున్న, మధ్య = నడుమునకు కట్టిన, పట్ట = పట్టీలయొక్క, బంధ = బంధమువలెనున్న, వలిత్రయీ = ముడుతలు మూడు కలది

37. అరుణారుణ కౌసుంభ వస్త్రభాస్వత్కటీతటీ

అరుణారుణ = మిక్కిలి ఎఱ్ఱనైన, కౌసుంభ = కుంకుమ రంగునువేసిన, వస్త్ర = వస్త్రములచే, భాస్వత్ = ప్రకాశించుచున్న, కటీతటీ = కటి ప్రదేశము కలది

38.రత్న కింకిణికా రమ్య రశనాదామ భూషితా

రత్న = రత్నములతో చేయబడిన, కింకిణికా = చిరుగంటలచే, రమ్య = అందమైన, రశనాదామ = ఒడ్డాణపు త్రాటిచే, భూషితా = అలంకరింపబడినది

39.కామేశజ్ఞాత సౌభాగ్య మార్దవోరు ద్వయాన్వితా

కామేశ = ఈశ్వరునిచే, జ్ఞాత = తెలియబడిన, సౌభాగ్య = లావణ్యము, మార్దవ = మృదుత్వములకల, ఊరుద్వయ = తొడలజంటతో, అన్వితా = కూడినది

40.మాణిక్య ముకుటాకార జానుద్వయ విరాజితా

మాణిక్య = ఒక పెద్ద మాణిక్యముచే చేయబడిన, ముకుట = టోపీ యొక్క ఆకార = స్వరూపముగల, జాను = మోకాళ్ళయొక్క ద్వయ జంటచే, విరాజితా = ప్రకాశించుచున్నది

41. ఇంద్రగోప పరిక్షిప్త స్మరతూణభజంఘికా

= ఇంద్రగోప = ఆరుద్ర పురుగులచే, పరిక్షిప్త = చుట్టును పొదగబడిన, స్మర మన్మధుని యొక్క, తూణ = అమ్ములపొదులతో, ఆభ = సమానమైన, జంఘికా = పిక్కలు కలది

42. గూఢగుల్ఫా

గూఢ = బలిసిన, గుల్ఫా = చీలమండలు కలది

43. కూర్మపృష్ఠ జయిష్ణు ప్రపదాన్వితా

కూర్మ = తాబేళ్ళయొక్క పృష్ఠ = వీపును, జయిష్ణు = జయించు స్వభావముకల,ప్రమద = మీగాళ్ళతో, అన్వితా = కూడినది

44. నఖదీధితి సంఛన్న నమజ్జన తమోగుణా

నఖ = గోళ్ళయొక్క దీధితి = కాంతులచే, సంఛన్న = చక్కగా కప్పివేయబడిన, నమత్ = నమస్కరించుచున్న, జన = జనుల, తమోగుణా = అజ్ఞానము కలది

45. పదద్వయ ప్రభాజాల పరాకృత సరోరుహా

= పదద్వయ = పదద్వంద్వముయొక్క ప్రభా = కాంతులయొక్క జాల సముదాయముచే, పరాకృత = తిరస్కరింపబడిన, సరోరుహా = పద్మములు కలది

46. శింజాన మణిమంజీర మండిత శ్రీపదాంబుజా

శింజాన = ధ్వనిచేయుచున్న, మణి = మణులుగల, మంజీర = అందెలచేత, మండిత = అలంకరింపబడిన, శ్రీ = శోభగల, పదాంబుజా = పద్మములవంటి పాదములు కలది

47.మరాళీ మందగమనా

మరాళీ = ఆడుహంసయొక్క, మంద = మెల్లనైన, గమనా = నడకపంటి నడక కలది

48. మహాలావణ్యశేవధిః

మహాలావణ్య = గొప్ప అందమునకు, శేవధిః = గనియైనది

49.సర్వారుణా

సర్వ = సకల వస్తువులయందును, అరుణా = ఎఱుపురంగు కలది

50.అనవద్యాంగీ

అనవద్య = నిందింపబడని, అంగీ = అవయవములు కలది

51. సర్వాభరణ భూషితా

సర్వ = సమస్తమైన, ఆభరణ = నగలచేత, భూషితా = అలంకరింపబడినది

52. శివ కామేశ్వరంకస్థా

శివ = శివస్వరూపుడు, కామ = కామస్వరూపుడునగు, ఈశ్వర = శంకరునియొక్క

అంక = తొడయందు, స్థా = ఉన్నది

53. శివా

శివా = పరమశివుని ఇచ్ఛా స్వరూపురాలు

54.స్వాధీనవల్లభా

స్వ = తనకు, అధీన = లోబడిన, వల్లభా = భర్త కలది

55. సుమేరు మధ్య శృంగస్థా

సుమేరు = మేరుపర్వతముయొక్క, మధ్య = మధ్యప్రదేశమందున్న, శృంగ శిఖరమందు, స్థా = ఉన్నది =

56. శ్రీమన్నగరనాయికా

శ్రీమత్ = ఐశ్వర్యముగల, నగర = విద్యానగరమునకు, నాయికా = ప్రభువురాలు

57. చింతామణి గృహాన్తస్థా

చింతామణి = చింతామణులచే నిర్మింపబడిన, గృహ = గృహముయొక్క,అన్తస్థా = లోపలనున్నది

58.పంచబ్రహ్మాసనస్థితా

పంచ = అయిదుగురు, బ్రహ్మ = బ్రహ్మలచే, ఆసన = మంచమువంటి ఆసనమందు, స్థితా = ఉన్నది

59.మహా పద్మాటవీ సంస్థా

మహా = గొప్ప, పద్మ = పద్మములుగల, అటవీ = అడవియందు, సంస్థా = ఉన్నది

60.కదంబవనవాసినీ

కదంబ = కడిమిచెట్లయొక్క, వన = తోటయందు, వాసినీ = నివసించునది

61. సుధాసాగరమధ్యస్థా

సుధాసాగర = అమృత సముద్రముయొక్క, మధ్యస్థా = మధ్యనున్నది

62. కామాక్షీ

కామ = అందమైన, అక్షి = నేత్రములు కలది

63.కామదాయినీ

కామ = కోరికలను, దాయినీ = ఇచ్చునది

64. దేవర్షి గణసంఘాత స్తూయమానాత్మ వైభవా

దేవ = దేవతలయొక్క, ఋషి = ఋషులయొక్క, గణ = గణదేవతలయొక్క, సంఘాత = సముదాయముచే, స్తూయమాన = స్తోత్రము చేయబడుచున్న, ఆత్మ = తనయొక్క, వైభవా = గొప్పతనము కలది

65. భండాసుర వధోద్యుక్త శక్తిసేనా సమన్వితా

భండాసుర = భండుడను రాక్షసునియొక్క, వధ = సంహరించుటయందు, ఉద్యుక్త = ప్రయత్నించు, శక్తి = స్త్రీ దేవతల, సేనా = సేనలతో, సమన్వితా = కూడియున్నది.

66. సంపత్కరీ సమారూఢ సింధుర వ్రజ సేవితా

సంపత్కరీ = సంపత్కరీ దేవిచేత, సమారూఢ = చక్కగా అధిష్ఠింపబడిన, సింధుర

వ్రజ = ఏనుగుల సముదాయముచే, సేవితా = సేవింపబడినది

67. అశ్వారూఢాధిష్ఠితాశ్వకోటి కోటిభిరావృతా

అశ్వారూఢా = అశ్వారూఢయను దేవిచేత, అధిష్ఠిత = ఎక్కబడిన, అశ్వ = గుఱ్ఱములయొక్క, కోటి = కోటిసంఖ్యచే గుణింపబడిన, కోటిభిః = కోట్లుచే, ఆవృతా = ఆవరింపబడినది

68.చక్రరాజరథారూఢ సర్వాయుధ పరిష్కృతా

చక్రరాజ = చక్రరాజమను పేరుగల, రథ = రథమందు, ఆరూఢ = అధిష్ఠించిన,

సర్వ = సమస్తమైన, ఆయుధ = ఆయుధములచే, అలంకరింపబడినది

69.గేయచక్రరథారూఢ మంత్రిణి పరిసేవితా

గేయచక్ర = గేయచక్రమను పేరుగల, రథ = రథమును, ఆరూఢ = అధిష్ఠించిన, మంత్రిణీ = మంత్రిణియగు శ్యామలాదేవిచే, పరిసేవితా = అన్నివైపులను సేవింప బడుచున్నది

70.కిరిచక్రరథారూఢ దండనాథా పురస్కృతా

కిరి = వరాహములచే లాగబడుచున్న, చక్ర = చక్రములుగల, రథ = రథమును, ఆరూఢ = ఎక్కిన, దండనాథా = దండము చేతియందెల్లప్పుడూగల వారాహీదేవిచేత, పురస్కృతా = సేవింపబడుచున్నది

71.జ్వాలామాలినికాక్షిప్త వహ్ని ప్రాకారమధ్యగా

జ్వాలామాలినికా = జ్వాలామాలిని అను పేరుగల చతుర్దశీ తిథిచేత, ఆక్షిప్త = నిర్మింపబడిన, వహ్నిప్రాకార = అగ్ని ప్రాకారముయొక్క, మధ్యగా = మధ్యన యున్నది

72. భండసైన్యవధోద్యుక్త శక్తి విక్రమహర్షితా

భండ = భండాసురుని, సైన్య = సేనయొక్క, వధ = సంహరించుట యందు, ఉద్యుక్త = ప్రయత్నించిన, శక్తి = వకులీశక్తి మొదలగు వారియొక్క, విక్రమ = పరాక్రమముచేత, హర్షితా = సంతోషించినది

73. నిత్యాపరాక్రమాటోప నిరీక్షణ సముత్సకా

నిత్యా = నిత్యలయొక్క (15గురు నిత్యలు), పరాక్రమ = పరాక్రమముయొక్క, ఆటోప = విస్తారముయొక్క, నిరీక్షణ = చూచుటయందు, సముత్సుకా = వేడుక కలది

74. భండపుత్ర వధోద్యుక్త బాలా విక్రమనందితా

భండ = భండాసురునియొక్క, పుత్ర = కుమారులయొక్క, వధ = సంహరించుట యందు, ఉద్యుక్త = ప్రయత్నించిన, బాలా = బాలాదేవియొక్క, విక్రమ = పరాక్రమముచే, నందితా = సంతోషించినది

75. మంత్రిణ్యంబా విరచిత విషంగవధతోషితా

మంత్రిణీ = మంత్రిణియగు, అంబా = శ్యామలచేత, విరచిత = చేయబడిన,

విషంగ = విషంగునియొక్క, వధ = సంహారముచే, తోషితా = సంతోషించినది

76. విశుక్ర ప్రాణహరణ వారాహీ వీర్య నందితా

విశుక్ర = విశుక్రునియొక్క, ప్రాణ = ప్రాణములను, హరణ = పోగొట్టిన, వారాహీ = వారాహిదేవియొక్క (ఈమె లలితకు దండినీదేవి), వీర్య = పరాక్రమముచే, నందితా = సంతోషించినది

77. కామేశ్వర ముఖాలోక కల్పిత శ్రీగణేశ్వరా

కామేశ్వర = శంకరునియొక్క, ముఖ = ముఖముయొక్క, ఆలోక = చూచుటచే,

కల్పిత = సృష్టింపబడిన, శ్రీగణేశ్వరా = విఘ్నేశ్వరుడు కలది

78. మహాగణేశ నిర్భిన్న విఘ్నయంత్ర ప్రహర్షితా

మహాగణేశ = గొప్పవాడగు గణపతిచే, నిర్భిన్న =నశింపచేయబడిన,

విఘ్నయంత్ర = జయ విఘ్న యంత్రముచే, ప్రహర్షితా = మిక్కిలి సంతోషించినది

79. భండాసురేంద్ర నిర్ముక్త శస్త్ర ప్రత్యస్త్ర వర్షిణీ

భండ = భండుడనే, అసురేంద్ర = రాక్షసరాజుచే, నిర్ముక్త = ప్రయోగింపబడిన, శస్త్ర = శస్త్రాస్త్రములకు, ప్రత్యస్త్ర = ఎదురుగావేయు శస్త్రాస్త్రములను, వర్షిణీ = కురిపించినది

80. కరాంగుళి నఖోత్పన్న నారాయణ దశాకృతిః

కర = రెండుచేతులయొక్క, అంగుళి = వ్రేళ్ళయొక్క, నఖ = పదిగోళ్ళవలన, ఉత్పన్న = పుట్టిన, నారాయణ = శ్రీమన్నారాయణునియొక్క, దశ = పది, ఆకృతిః = అవతారములు కలది

81.మహా పాశుపతాస్త్రాగ్ని నిర్దగ్ధాసుర సైనికా

మహాపాశుపత = మహాపాశుపతమను పేరుగల, అస్త్ర = అస్త్రముయొక్క, అగ్ని = అగ్నిచే, నిర్దగ్ధ = పూర్తిగా దహింపచేయబడిన, అసుర = భండాసురునియొక్క, సైనికా = సేనలు కలది

82.కామేశ్వరాస్త్ర నిర్దగ్ధ సభండాసుర శూన్యకా

కామేశ్వర = కామేశ్వరునియొక్క, అస్త్ర = బాణముచే, నిర్దగ్ధ = మిక్కిలి దహింపబడిన,

సభండాసుర = భండాసురునితో కూడిన, శూన్యకా = శూన్యక నగరము కలది

83.బ్రహ్మోపేంద్ర మహేంద్రాది దేవసంస్తుత వైభవా

బ్రహ్మ = బ్రహ్మదేవుడు, ఉపేంద్ర = విష్ణువు, మహేంద్ర = దేవేంద్రుడు, ఆది = మొదలుగాగల, దేవ = దేవతలచే, సంస్తుత = స్తోత్రముచేయబడిన, వైభవా = పరాక్రమము కలది

84. హరనేత్రాగ్ని సందగ్ధ కామసంజీవనౌషధిః

హర = శంకరునియొక్క, నేత్ర = తృతీయనేత్రమందలి, అగ్ని = అగ్నిచే, సందగ్ధ = పూర్తిగ దహింపబడిన, కామ = మన్మధునియొక్క, సంజీవన = బ్రతికించుటకొరకైన,ఓషధిః = ఓషధి అయినది

85. శ్రీమద్వాగ్భవ కూటైక స్వరూప ముఖపంకజా

శ్రీమత్ = మహిమగల, వాగ్భవ = వాగ్భవమను పేరుగల, కూట = అక్షరసముదాయమే, ఏక = ముఖ్యమగు, స్వరూప = స్వరూపముగాగల, ముఖపంకజా = తామరపూవువంటి ముఖము కలది. పంచదశీ మంత్రమందలి ప్రథమకూటమే ముఖముగా కలది(ముఖం స్థూలరూపం, కూటాక్షరం సూక్ష్మరూపం)

86. కంఠాధఃకటిపర్యంత మధ్యకూటస్వరూపిణీ

కంఠ = కంఠముయొక్క, అధః = క్రింద, కటి పర్యంత = మొలవరకూ ఉన్న శరీరము, మధ్యకూట = శ్రీవిద్యలోని మధ్యనున్న షడక్షర సముదాయమే, స్వరూపిణీ = స్వరూపముగా కలది

87.శక్తికూటైకతాపన్న కట్యధోభాగధారిణీ

శక్తికూట = శక్తికూటముతో, ఏకతా = ఏకత్వమును, ఆపన్న = పొందిన, కటి = కటిప్రదేశముయొక్క, అధోభాగ = క్రింది ప్రదేశమును, ధారిణీ = ధరించినది పంచదశీ మంత్ర తృతీయకూటము కటి క్రింది ప్రదేశముగా కలది

88.మూలమంత్రాత్మికా

మూలమంత్ర = పంచదశీ మూలమంత్రమే, ఆత్మికా = స్వరూపముగా కలది

89.మూలకూటత్రయ కలేబరా

మూల = మూలమంత్రముయొక్క, కూటత్రయ = కూటత్రయమే, కలేబరా = శరీరముగా కలది

90.కులామృతైకరసికా

కుల = కులమునుండి వచ్చిన, అమృత = అమృతముయొక్క, ఏకరసికా = ముఖ్య రసానుభూతి కలది

సుషుమ్నా మార్గము (సహస్రారం) ద్వారా స్రవించు అమృతమును ఆస్వాదించునది

91.కులసంకేతపాలినీ

కుల = శాస్త్రమందలి, సంకేత = రహస్యములను, పాలినీ = రక్షించునది

92.కులాంగనా

కుల = సద్వంశమందు పుట్టిన, అంగనా = స్త్రీ

93.కులాంతస్థా

కుల = కులముయొక్క, అంతః = మధ్యమందు, స్థా = ఉన్నది.త్రిపుటిలో ప్రమాణ స్వరూపురాలు

94. కౌలినీ

కౌలినీ = కౌలము కలది (సహస్రార కమల సంబంధము)

95.కులయోగినీ

కుల = వెనుక చెప్పిన కుల శబ్దార్థములతో, యోగినీ = సంబంధము కలది

96.అకులా

అకులా = అకులా స్వరూపురాలు లేదా కులము లేనిది సుషుమ్నా నాడి కంటె పైన ఉన్న సహస్రదళ కమలమందున్నది

97.సమయాంతస్థా

సమయ = సమయముయొక్క అంతస్థా = లోపల ఉన్నది. దహరాకాశమందు భావించిన శ్రీచక్రమందలి పూజాది స్వరూపము కలది

98.సమయాచారతత్పరా

సమయాచార = సమయమను పేరుగల ఆచారమందు, తత్పరా = ఆసక్తి కలది

99. మూలాధారైక నిలయా

మూలాధార = మూలాధార చక్రమే, ఏక = ముఖ్యమగు, నిలయా = నివాసముగా కలది

100. బ్రహ్మగ్రంథి విభేదినీ

బ్రహ్మగ్రంధి = స్వాధిస్థాన చక్రమందుండు బ్రహ్మగ్రంధిని, విభేదినీ = విడగొట్టునది

101. మణిపూరాంతరుదితా

మణిపూర = మణిపూర చక్రముయొక్క, అంతః = క్రింది భాగమునుండి,ఉదితా = ప్రకటమైనది

102. విష్ణుగ్రంధి విభేదినీ

విష్ణుగ్రంధి = విష్ణుగ్రంధిని, విభేదినీ = విడగొట్టునది

103. ఆజ్ఞా చక్రాంతరాళస్థా

ఆజ్ఞాచక్ర = ఆజ్ఞాచక్రముయొక్క, అంతరాళ = మధ్యప్రదేశమందు, స్థా = ఉన్నది

104. రుద్రగ్రంధి విభేదినీ

రుద్రగ్రంధి = అనాహతచక్ర సంబంధ రుద్రగ్రంధిని, విభేదినీ = విడగొట్టునది

105. సహస్రారాంబుజారూఢా

సహస్రార = వెయ్యి దళములుగల, అంబుజ = సహస్రార పద్మమును

,అరూఢా = అధిష్ఠించియున్నది.

106. సుధాసారాభివర్షిణీ

సుధా = అమృతముయొక్క, ఆసారా = ధారావర్షమును, అభివర్షిణీ = కురిపించునది

107.తటిల్లతా సమరుచిః

తటిల్లతా = మెరుపుతీగతో, సమ = సమానమైన, రుచిః = కాంతి కలది

108.షట్చక్రోపరి సంస్థితా

షట్ = ఆరువిధములైన, చక్ర = మూలాధారాది చక్రములయొక్క ఉపరి =

పైభాగమందు,(సహస్రారమందు) సంస్థితా = చక్కగా ఉన్నది.

109.మహాసక్తిః

మహః = ఉత్సవమునందు, (. సహస్రారమందలి శివశక్తి సంయోగ రూపోత్సవమందు) ఆసక్తిః = ఆసక్తి కలది

110. కుండలినీ

కుండలినీ = పామువంటి ఆకారము కలది

111.బిసతంతు తనీయసీ

బిసతంతు = తామరకాడలోని దారమువలె, తనీయసీ = సన్నని స్వరూపము (సూక్ష్మ) కలది

112.భవానీ =

భవుని భార్య ఐనది

113. భావనాగమ్యా

భావనా = భావనచేత (భావన అనే ఉపాసన లేదా ధ్యానము), గమ్యా = పొందదగినది

లేదా అగమ్యా = పొందశక్యముకానిది

114. భవారణ్య కుఠారికా

భవ = సంసారమనెడు, అరణ్య = అడవికి, కుఠారికా = గండ్రగొడ్డలి వంటిది

115. భద్రప్రియా

భద్ర = మంగళములు, ప్రియా = ఇష్టముగా కలది

116. భద్రమూర్తిః

భద్ర = మంగళమగు, మూర్తిః = స్వరూపము కలది

117. భక్త సౌభాగ్యదాయినీ

భక్త = భక్తులకు, సౌభాగ్య = సౌభాగ్యమును, దాయినీ = ఇచ్చునది

118. భక్తిప్రియా

భక్తి = భక్తి, ప్రియా = ఇష్టముగా కలది

119. భక్తిగమ్యా

భక్తి = చక్కని ఆరాధన (సమాధి) చే, గమ్యా = ప్రత్యక్షమగునది

120. భక్తివశ్యా

భక్తి = భక్తికి, వశ్యా = స్వాధీనురాలు

121. భయాపహా

భయ = భయములను, అపహా = పోగొట్టునది

122.శాంభవీ

శంభుని భార్య,ఎనిమిది వత్సరముల కన్యా స్వరూపురాలు

123.శారదారాధ్యా

శారాదా = సరస్వతిచే, ఆరాధ్యా = ఆరాధింపదగినది

124.

శర్వాణీ = శర్వుని భార్య (కుజుడు ఈమె కుమారుడు)

125.

శర్మదాయినీ

శర్మ = సుఖమును, దాయినీ = ఇచ్చునది

126. శాంకరీ

శంకరుని స్త్రీ

127.శ్రీకరీ

ఐశ్వర్యము నిచ్చునది

128.సాధ్వీ

ఇతరులకు సాధ్యముకాని పాతివ్రత్యము కలది

129. శరచ్చంద్రనిభాననా

శరత్ = శరత్కాలమందలి, చంద్ర = చంద్రునితో, నిభ = సమానమగు,

ఆసనా = ముఖము కలది

130. శాతోదరీ

శాత = కృశించిన, ఉదరీ = పొట్ట కలది

131. శాంతిమతీ

శాంతిమతీ = శాంతి కలది

132. నిరాధారా

నిరాధారా = సర్వమునకు ఆమె ఆధారమే కాని ఆమెకు వేరొక ఆధారము లేనిది

133. నిరంజనా

నిరంజనా = మాయా సంబంధము లేనిది

134.నిర్లేపా

= కర్మసంబంధము లేనిది

135.నిర్మలా

= అవిద్య లేనిది

136. నిత్యా

= త్రికాలములందు ఒక్క విధముగా నున్నది

137. నిరాకారా

నిరాకారా = స్వరూపము లేనిది

138.నిరాకులా

నిరాకులా = తొట్రుపాటు లేనిది

139. నిర్గుణా

నిర్గుణా = సత్వాది గుణములు లేనిది

140.నిష్కళా

నిష్కళా = కళలు (అవయవములు) లేనిది

141. శాంతా

శాంతా = శమము కలది

142. నిష్కామా

నిష్కామా = కోరికలు లేనిది

143. నిరుపప్లవా

నిరుపప్లవా = నాశనము లేనిది

144. నిత్యముక్తా

నిత్యముక్తా = ఎల్లప్పుడు ముక్తురాలు

145.

నిర్వికారా

నిర్వికారా = వికారములు లేనిది

146.నిష్ప్రపంచా

నిష్ప్రపంచా = ప్రపంచములు లేనిది

147. నిరాశ్రయా

నిరాశ్రయా = ఆధారము లేనిది

148. నిత్యశుద్ధా

నిత్య = ఎల్లప్పుడు, శుద్ధా = పరిశుద్ధమైనది

1. ఎల్లప్పుడు మాలిన్యము లేనిది

149. నిత్యబుద్ధా

నిత్య = ఎల్లప్పుడు, బుద్ధా = జ్ఞానస్వరూపురాలు

150. నిరవద్యా

నిరవద్యా = నిందింపదగిన అజ్ఞాన వికారములు లేనిది

151. నిరంతరా

నిరంతరా = అవకాశము లేనిది

152. నిష్కారణా

నిష్కారణా = తనకితర కారణములు లేనిది

153. నిష్కళంకా

నిష్కళంకా = పాపములు లేనిది

154. నిరుపాధిః

నిరుపాధిః = అవిద్య లేనిది

155. నిరీశ్వరా

నిరీశ్వరా = తనకు వేరొక ప్రభువు లేనిది

2. సేశ్వర, నిరీశ్వర స్వరూపములు రెండును తానే అయినది

156. నీరాగా

నీరాగా = కోరికలు లేనిది

157.

రాగమధనీ

రాగమధనీ = భక్తులకు వైరాగ్యమును కలిగించి అనురాగమును పోగొట్టునది

158. నిర్మదా

నిర్మదా = మదము లేనిది

159.మదనాశనీ

మదనాశనీ = మదమును పోగొట్టునది

160. నిశ్చింతా

నిశ్చింతా = విచారము లేనిది

161. నిరహంకారా

నిరహంకారా = అహంకారము లేనిది

162. నిర్మోహా

నిర్మోహా = వైచిత్ర్యము లేనిది

163.మోహనాశినీ

మోహనాశినీ = వైచిత్ర్యమును పోగొట్టునది

164. నిర్మమా

నిర్మమా = మమకారము లేనిది

165.మమతాహన్త్రీ

మమతాహన్త్రీ = మమకారమును పోగొట్టునది

166.నిష్పాపా

నిష్పాపా = పాపములు లేనిది

167.పాపనాశినీ

పాపనాశినీ = పాపములు పోగొట్టునది

168. నిష్క్రోధా

నిష్క్రోధా = క్రోధము లేనిది

169. క్రోధశమనీ

క్రోధశమనీ = క్రోధమును పోగొట్టునది

170. నిర్లోభా

నిర్లోభా = లోభగుణము లేనిది

171. లోభనాశనీ

లోభ = లోభమును, నాశనీ = పోగొట్టునది

172. నిస్సంశయా

నిస్సంశయా = సంశయములు లేనిది

173. సంశయఘ్నీ

సంశయఘ్నీ = సంశయములను నశింపచేయునది

174. నిర్భవా

నిర్భవా = పుట్టుక లేనిది

175. భవనాశినీ

భవనాశినీ = సంసారమును నశింపచేయునది

176. నిర్వికల్పా

నిర్వికల్పా = వికల్పములు లేనిది

177. నిరాబాధా

నిరాబాధా = బాధ (నాశనము) లేనిది

178. నిర్భేదా

నిర్భేదా = భేదములు లేనిది

179. భేదనాశినీ

భేదనాశినీ = భేదములను పోగొట్టునది

180. నిర్నాశా

నిర్నాశా = నాశనము లేనిది

181.మృత్యుమథనీ

మృత్యుమథనీ = మృత్యువును పోగొట్టునది

182.నిష్క్రియా

నిష్క్రియా = ఏ క్రియలు లేనిది

183.నిష్పరిగ్రహా

నిష్పరిగ్రహా = పరిజనము లేనిది

184. నిస్తులా

నిస్తులా = సాటిలేనిది

185. నీలచికురా

నీల = నల్లని, చికురా = జుట్టు కలది

186. నిరపాయా

నిరపాయా = అపాయము లేనిది

187.నిరత్యయా

నిరత్యయా = అతిక్రమాదులు లేనిది

188. దుర్లభా

దుర్లభా = పొందశక్యము కానిది

189. దుర్గమా

దుర్గమా = తెలియశక్యము కానిది

1. తెలియశక్యము కానిది

2. దుర్గముడను రాక్షసుని సంహరించినది

190. దుర్గా

దుర్గా = దుర్గముని సంహరించుటచే దుర్గ అను పేరు కలది

191. దుఃఖహంత్రీ

దుఃఖహంత్రీ = దుఃఖములను పోగొట్టునది

192. సుఖప్రదా

సుఖప్రదా = సుఖముల నిచ్చునది

193. దుష్టదూరా

దుష్టదూరా = దోషముగలవారిచే పొందశక్యము కానిది

194. దురాచారశమనీ

దురాచార = చెడునడవడికను, శమనీ = పోగొట్టునది

195.

దోషవర్ణితా

దోషవర్జితా = రాగద్వేషాది దోషములు లేనిది

196. సర్వజ్ఞా

సర్వజ్ఞా = అన్నిటిని తెలిసినది

197. సాంద్రకరుణా

సాంద్రకరుణా = గొప్పదయ కలది

198. సమానాధికవర్జితా

సమానాధికవర్జితా = సమానమగు వానిచేతను, అధికమగు వానిచేతను విడిచి

పెట్టబడినది(. తనతో సముడుగాని, తనకంటె అధికుడుగాని లేనిది)

199. సర్వశక్తిమయీ

సర్వశక్తిమయీ = సకల శక్తుల స్వరూపురాలు

200. సర్వమంగళా

సర్వమంగళా = సర్వ శుభముల నిచ్చునది

201.సద్గతిప్రదా

సద్గతిప్రదా = స్వర్గము మొదలు మోక్షము వరకుగల సద్గతులను ఇచ్చునది

202. సర్వేశ్వరీ

సర్వేశ్వరీ = సమస్తమునకు అధిపతిరాలు

203. సర్వమయీ

సర్వమయీ = పృథ్వీతత్త్వము మొదలు శివతత్త్వము వరకుగల సకల తత్త్వ స్వరూపురాలు

204.సర్వమంత్రస్వరూపిణీ

సర్వమంత్రస్వరూపిణీ = సప్తకోటి మహామంత్రములు స్వరూపముగా కలది

205.సర్వయంత్రాత్మికా

సర్వయంత్రాత్మికా = సకల యంత్రముల స్వరూపమే స్వరూపముగా కలది

206.సర్వతంత్రాత్మికా

సర్వతంత్రాత్మికా = సర్వతంత్రములు శరీరముగా కలది

207. మనోన్మనీ

మనోన్మనీ = త్రిపుటి నశించిన అవ్యక్తావస్థా స్వరూపురాలు(బ్రహ్మ రంధ్రమునకు క్రింది ప్రదేశము కలదు. దానికి మనోన్మని అని పేరు. ఆ స్వరూపురాలు)

208. మాహేశ్వరీ

మాహేశ్వరీ = మహేశ్వరుని శక్తి స్వరూపురాలు

209. మహాదేవీ

మహాదేవీ = గొప్పదగు దేవి

210. మహాలక్ష్మీః

మహాలక్ష్మీః = పూజ్యురాలగు లక్ష్మి

211. మృడప్రియా

మృడప్రియా = మృడుడను పేరుగల శివుని భార్య

212. మహారూపా

మహారూపా = గొప్పరూపము కలది

213. మహాపూజ్యా

మహాపూజ్యా = గొప్పవారిచే కూడ పూజింపదగినది

214. మహాపాతకనాశినీ

మహాపాతకనాశినీ = బ్రహ్మహత్యాది మహాపాపములను పోగొట్టునది

215. మహామాయా

మహామాయా = అందరకు మోహము (అజ్ఞానము)ను కలిగించునది

216. మహాసత్వా

మహాసత్వా = గొప్ప బలము కలది లేదా గొప్ప సత్వగుణము కలది

217. మహాశక్తిః

మహాశక్తిః = గొప్ప సామర్థ్యము కలది

218. మహారతిః

మహారతిః = జ్ఞానులకు ఈమెయందు అధికమగు ఆసక్తి కలదు

219. మహాభోగా

మహాభోగా = మిక్కిలి విస్తారముగా పెరుగుట కలది

220. మహైశ్వర్యా

మహైశ్వర్యా = గొప్ప ప్రభుత్వము కలది

221. మహావీర్యా

మహావీర్యా = గొప్ప వీర్యము(తేజస్సు) కలది

222. మహాబలా

మహాబలా = గొప్ప గంధాదులు కలది.

223. మహాబుద్ధిః

మహాబుద్ధిః = అధికమగు బుద్ధి స్వరూపురాలు

224. మహాసిద్ధిః

మహాసిద్ధిః = గొప్ప సిద్ధి స్వరూపురాలు

225. మహాయోగీశ్వరేశ్వరీ

మహాయోగీశ్వరేశ్వరీ = గొప్పవారగు యోగీశ్వరులకు కూడ ప్రభువురాలు

226. మహాతంత్రా

మహాతంత్రా = గొప్ప తంత్రములు కలది

227. మహామంత్రా

మహామంత్రా = అనేక మంత్రములు కలది (తత్త్వ స్వరూపురాలు)

228. మహాయంత్రా

మహాయంత్రా = మహాయంత్ర స్వరూపురాలు

229. మహాసనా

మహాసనా = షట్ త్రింశ తత్త్వములు (36) ఆసనముగా కలది

230. మహాయాగక్రమారాధ్యా

మహాయాగక్రమారాధ్యా = మహాయాగ పరిపాటిచే ఆరాధింపదగినది

(బ్రాహ్మ్యాదులు అష్టమాతృకలు ఒక్కొక్కరికి ఎనమండుగురు చొప్పున అక్షోభ్యాదులు 64గురు యోగినులు. వీరియొక్క పూజతో కూడినది మహాయాగము. 64గురు యోగినుల యొక్క పూజతో కూడిన విధానముచే ఆరాధింపదగినది)

231. మహాభైరవపూజితా

మహాభైరవపూజితా = మహాభైరవునిచే పూజింపబడినది.

232. మహేశ్వర మహాకల్ప మహాతాండవ సాక్షిణీ

మహేశ్వర = శంకరుని యొక్క మహాకల్ప మహాతాండవ = ప్రళయకాలమందు

చేయు తాండవమునకు, సాక్షిణీ = సాక్షిగా నున్నది

233. మహాకామేశ మహిషీ

మహాకామేశ మహిషీ = పరమశివుడనెడు రాజుగారి భార్య

234. మహాత్రిపురసుందరీ

మహాత్రిపురసుందరీ = త్రిపుటి స్వరూపురాలయిన గొప్ప సుందరి

235.చతుష్షష్ట్యుపచారాఢ్యా

చతుష్షష్ట్యుపచారాఢ్యా = 64 ఉపచారములే ధనముగా కలది

236. చతుష్షష్టి కళామయీ

చతుష్షష్టి కళామయీ = 64 కళలు స్వరూపముగా కలది

237. మహాచతుష్షష్టికోటి యోగినీగణసేవితా

మహాచతుష్షష్టికోటి యోగినీగణసేవితా = త్రైలోక్యమోహనాది తొమ్మిది చక్రములలోను ప్రతిచక్రమునందు 64 కోట్లు

చొప్పున వేరువేరుగనున్న యోగినులచే పూజింపబడునది

238. మనువిద్యా

మనువిద్యా = మనువు ఉపాసించిన విద్యా స్వరూపురాలు

239. చంద్రవిద్యా

చంద్రవిద్యా = చంద్రుడు ఉపాసించిన విద్యా స్వరూపురాలు

240. చంద్రమండల మధ్యగా

చంద్రమండల మధ్యగా = చంద్రబింబములో మధ్య ఉన్నది.

241. చారురూపా

చారురూపా = అందమైన శరీరకాంతి విశేషము కలది

242 చారుహాసా

చారుహాసా = సుందరమగు నవ్వుగలది

243. చారుచంద్రకళాధరా.

చారుచంద్రకళాధరా = వృద్ధిక్షయములు లేని చంద్రకళను ధరించినది

244. చరాచరజగన్నాథా

చరాచరజగన్నాథా = జంగమము, స్థావరము అను జగత్తునకు ప్రభువురాలు

245. చక్రరాజనికేతనా

చక్రరాజనికేతనా = శ్రీచక్రమే నివాసస్థానముగా కలది

246. పార్వతీ

పార్వతీ = హిమవత్పర్వతకుమారి

247. పద్మనయనా

పద్మనయనా = పద్మములవంటి నేత్రములు కలది

248.పద్మరాగసమప్రభా

పద్మరాగసమప్రభా = పద్మరాగ మాణిక్యములతో సమానమగు కాంతి కలది

249. పంచప్రేతాసనాసీనా

పంచప్రేతాసనాసీనా = అయిదుగురు ప్రేతలచే నిర్మింపబడిన ఆసనమందు కూర్చున్నది (బ్రహ్మ విష్ణు రుద్ర ఈశ్వరుడు సదాశివుడు వీరికి పంచప్రేతలని పేరు)

250. పంచబ్రహ్మస్వరూపిణీ

పంచబ్రహ్మస్వరూపిణీ = పంచబ్రహ్మల స్వరూపము కలది(బ్రహ్మ, విష్ణు, రుద్ర, ఈశ్వర, సదాశివ)

251 చిన్మయీ

చిన్మయీ = చైతన్య స్వరూపురాలు

252.పరమానందా

పరమానందా = ఉత్కృష్టమగు ఆనంద స్వరూపురాలు

253.విజ్ఞానఘనరూపిణీ

విజ్ఞానఘనరూపిణీ = ఘనీభవించిన చైతన్యరసమే స్వరూపముగా కలది

254.ధ్యానధ్యాతృధ్యేయరూపా

ధ్యానధ్యాతృధ్యేయరూపా = ధ్యానము, ధ్యానము చేయువాడు, ధ్యానము చేయబడునది

ఈ మూడింటి స్వరూపము కలది.

255.ధర్మాధర్మ వివర్జితా

ధర్మాధర్మవివర్జితా = ధర్మాధర్మములు(పుణ్యపాపములు) రెండును లేనిది

256.విశ్వరూపా

విశ్వరూపా = ప్రపంచ స్వరూపురాలు

257. జాగరణీ

జాగరణీ = జాగ్రదావస్థను పొందిన జీవస్వరూపురాలు

258. స్వపంతీ

స్వపంతీ = స్వప్నావస్థాభిమాని జీవస్వరూపురాలు (సాధారణ జీవులందరి స్వప్నావస్థకు మూలశక్తిగా, అధిష్ఠాన దేవత.)

259.తైజసాత్మికా

తైజసాత్మికా = హిరణ్యగర్భ(బంగారు అండము నుండి పుట్టినవాడు. బ్రహ్మ.) స్వరూపురాలు

260. సుప్తా

సుప్తా = కారణ శరీరంలో ఉండి, గాఢనిద్రను అనుభవించే జీవుని (ప్రాజ్ఞుని) రూపం ఈ సుప్తా.

---

261. ప్రాజ్ఞాత్మికా

ప్రాజ్ఞాత్మికా = గాఢనిద్రలో ఉన్న జీవులందరి సమూహ రూపమైన ఈశ్వరుని స్వరూపం ఈ ప్రాజ్ఞాత్మికా.

---

262. తుర్యా

తుర్యా = మెలకువ, స్వప్నం, గాఢనిద్ర అనే మూడు అవస్థలకు అతీతమైన నాలుగో (తురీయ) స్థితి యొక్క రూపం ఈ తుర్యా.

263. సర్వావస్థావివర్జితా

సర్వావస్థావివర్జితా = అన్ని అవస్థలచే విడువబడినది

264. సృష్టికర్త్రీ

సృష్టికర్త్రీ = జగత్తులను నిర్మించినది

265. బ్రహ్మరూపా

బ్రహ్మరూపా = చతుర్ముఖ బ్రహ్మ స్వరూపురాలు

266. గోప్త్రి

గోప్త్రి = జగత్తులను రక్షించునది

267. గోవిందరూపిణీ

గోవిందరూపిణీ = విష్ణు స్వరూపము కలది

268. సంహారిణీ

సంహారిణీ = జగత్తులను సంహరించునది

269.రుద్రరూపా

రుద్రరూపా = రుద్రుని స్వరూపము కలది

270. తిరోధానకరీ

తిరోధానకరీ = కనిపించకుండునట్లు చేయునది

271.ఈశ్వరీ

ఈశ్వరీ = పరాహంతా (చైతన్య) స్వరూపురాలు

272. సదాశివా

సదాశివా = సదాశివుడగు ఈశ్వరునితో అభేదమును పొందినది

273. అనుగ్రహదా

అనుగ్రహదా = ప్రళయమందు లయించిన జగములను మరల సృష్టించునది

274. పంచకృత్యపరాయణా

పంచకృత్యపరాయణా = అయిదు విధములైన కృత్యములందు ఆసక్తురాలు (సృష్టి,

స్థితి, సంహార, తిరోధాన, అనుగ్రహములు)

275. భానుమండల మధ్యస్థా

భాను = సూర్యునియొక్క, మండల = బింబముయొక్క, మధ్యస్థా = మధ్య ఉన్నది

276. భైరవీ

భైరవీ = భైరవుడగు పరమశివుని భార్య

క్షమించండి, మీరు అడిగిన నామాన్ని, దానికి ఉన్న అర్థాన్ని తీసుకుని, దాన్ని సులభమైన తెలుగులో ఒకే వాక్యంలో తిరిగి వ్రాయడానికి సిద్ధంగా ఉన్నాను.

277. భగమాలినీ

భగమాలినీ = ఆరు రకాల శ్రేష్ఠమైన ఐశ్వర్యాలను (సంపదలను) మాల వలె ధరించిన స్వరూపురాలు ((ఐశ్వర్యము, ధర్మము, యశస్సు, శ్రీ, జ్ఞానము, విజ్ఞానము ఈ ఆరింటికి భగమని పేరు)

278. పద్మాసనా

పద్మాసనా = పద్మము పీఠముగా కలది

279. భగవతీ

భగవతీ = షడ్గుణైశ్వర్య సంపన్నురాలు

దేవీపురాణమునందు చెప్పిన ఉత్పత్తి వినాశాదులు ఆరింటిని తెలిసికొనుచున్నది

280.. పద్మనాభ సహోదరీ

పద్మనాభ సహోదరీ = విష్ణుమూర్తికి తోడబుట్టినది

281. ఉన్మేష నిమేషోత్పన్న విపన్న భువనావళీ

ఉన్మేష = కంటిరెప్పలు విప్పుట, నిమేష = మూయుటచే, ఉత్పన్న = పుట్టినవి,

విపన్న = నశించినవి అగు, భువనావళీ = లోకముల సముదాయము కలది

282. సహస్రశీర్షవదనా

సహస్ర = అనేక, శీర్ష = తలలు, వదనా = ముఖములు కలది

283. సహస్రాక్షీ

సహస్ర = అనేక, అక్షి = నేత్రములు కలది

284. సహస్రపాత్

సహస్ర = అనేక, పాత్ = పాదములు కలది

285. ఆబ్రహ్మకీట జననీ

ఆబ్రహ్మ = హిరణ్యగర్భుడు మొదలుకొని స్తంబమను పురుగు వరకుగల,కీట = జీవులకు, జననీ = తల్లి

286. వర్ణాశ్రమవిధాయినీ

వర్ణ = బ్రాహ్మణాది వర్ణములను, ఆశ్రమ = బ్రహ్మచర్యాది ఆశ్రమములను,విధాయినీ = నిర్మించినది

287. నిజాజ్ఞారూపనిగమా

నిజాజ్ఞారూప = తన ఆజ్ఞగానైన, నిగమా = వేదములు కలది

288.పుణ్యాపుణ్య ఫలప్రదా

పుణ్య = పుణ్య ఫలమును, అపుణ్య = పాప ఫలమును కూడ, ఫలప్రదా = ఇచ్చునది

289.శ్రుతిసీమంత సిందూరీ కృత పాదాబ్జధూళికా

శ్రుతిసీమంత = ఉపనిషత్తులయందు, సిందూరీకృత = ఎరుపు రంగుకలదిగాచేయబడిన, (రహస్యార్థము కలదిగా చేయబడిన), పాదాబ్జ = పాదపద్మములయొక్కధూళికా = పరాగము కలది

290.సకలాగమసందోహ శుక్తి సంపుటమౌక్తికా

సకలాగమసందోహ = అన్ని ఆగమముల సముదాయమనెడు, శుక్తి = ముత్యపుచిప్పల, సంపుట = సంపుటమందలి (ఒకదానిమీద ఒకటి బోర్లించినచో సంపుటముఅంటారు), మౌక్తికా = అడ్డబాసయందలి ముత్యము కలది

291. పురుషార్థప్రదా

పురుషార్థప్రదా = చతుర్విధపురుషార్థములను ఇచ్చునది

292. పూర్ణా

పూర్ణా = అంతట నిండియున్నది

293. భోగినీ

భోగినీ = భోగములు కలది.

294.భువనేశ్వరీ

భువనేశ్వరీ = సకల లోకములకు ప్రభువురాలు

295. అంబికా

అంబికా = మాతృదేవత అయినది

296. అనాదినిధనా

అనాదినిధనా = జనన మరణములు లేనిది

297. హరి బ్రహ్మేంద్ర సేవితా

హరి = విష్ణువు, బ్రహ్మ = బ్రహ్మ, ఇంద్ర = ఇంద్రుడు, సేవితా = వీరిచే సేవింప

బడునది

298. నారాయణీ

నారాయణీ = శివుని భార్య (విష్ణువు సోదరి)

299. నాదరూపా

నాదరూపా = నాదమే స్వరూపముగా కలది

300. నామరూపవివర్జితా

నామ = నామము, రూప = రూపములచే, వివర్జితా = విడువబడినది

301. హ్రీంకారీ

హ్రీంకారీ = సిగ్గు కలుగచేయునది

302. హ్రీమతీ

ప్రేమతీ = సిగ్గుకలది

303. హృద్యా

హృద్యా = మనోహరమైనది

304.హేయోపాదేయవర్ణితా

హేయ = విడిచిపెట్ట తగినవి, ఉపాదేయ = గ్రహించదగినవి, వర్ణితా = రెంటిచేతను

విడువబడినది (విడచునవి, చేయునవి కూడా లేనిది (విధి నిషేధములు)

305.రాజరాజార్చితా

రాజరాజ = కుబేరునిచే, అర్చితా = ఉపాసింపబడునది.

306. రాజ్ఞీ

రాజ్ఞీ= రాణి ఐనది

307. రమ్యా

రమ్యా = సౌందర్యము కలది

308.రాజీవలోచనా

రాజీవ = పద్మములవంటి, లోచనా = నేత్రములు కలది

309.రంజనీ = భక్తులను ఆనందింపచేయునది

310. రమణీ

రమణీ = భక్తులతో క్రీడించునది

311. రస్యా

రస్యా = అనుభవింపదగినది (ఇదమిద్దమని చెప్పశక్యము కానిది)

312.రణత్కింకిణి మేఖలా

రణత్ = ధ్వనిచేయుచున్న, కింకిణి = చిరుగంటలుగల, మేఖలా = ఒడ్డాణము కలది

313. రమా

రమా = లక్ష్మీ స్వరూపురాలు

314

రాకేందువదనా

రాకేందు = పూర్ణచంద్రునివంటి, వదనా = మోము కలది

315.రతిరూపా

రతిరూపా = రతీదేవియే రూపముగా కలది

316. రతిప్రియా

రతిప్రియా = రతీదేవి ఇష్టముగా కలది

317.రక్షాకరీ

రక్షాకరీ =రక్షించునది (స్థితిని చేయునది)

318. రాక్షసఘ్నీ

రాక్షసఘ్నీ = రాక్షసులను సంహరించునది

319. రామా

రామా = స్త్రీ యైనది (అన్ని స్త్రీ స్వరూపములు తానైనది)

320. రమణలంపటా

రమణ = భర్తయందు, లంపటా = ఆసక్తి కలది

321. కామ్యా

కామ్యా = ముముక్షువులచే కోరబడుచున్నది

322.కామకలారూపా

కామకలారూపా = కామకళా స్వరూపురాలు

323.కదంబ కుసుమప్రియా

కదంబ కుసుమప్రియా = కడిమిపువ్వులు ఇష్టముగా కలది

324.కల్యాణీ

కల్యాణీ = మంగళ స్వరూపురాలు

325.జగతీకన్దా

జగతీకన్దా = జగత్తుయొక్క మూలము కలది

326.కరుణారస సాగరా

కరుణారస = కరుణ అనెడు రసముగల, సాగరా = సముద్రములు కలది

327. కలావతీ

కలావతీ = 64 కళలు కలది.

328.కలాలాపా

కలాలాపా = అవ్యక్త మధురమైన మాటలు కలది

329. కాన్తా

కాన్తా = పరమాత్మయే సిద్ధాంతమను బుద్ధిని కలిగించునది

330.కాదంబరీప్రియా

కాదంబరీ = ఉత్తమమగు మద్యమే, ప్రియా = ఇష్టముగా కలది.

331. వరదా

వరదా = కోరికల నెరవేర్చునది, వరముల నిచ్చునది

332.వామనయనా

వామనయనా = అందమైన నేత్రములు కలది

333.వారుణీమదవిహ్వలా

వారుణీమదవిహ్వలా = వారుణీ (ఖర్జూర) రసపానజన్య ఆనందముచే బాహ్యస్పృహ

లేనిది, శేషుడువలె భూభారమును వహించుటయందు చంచలత్వము లేనిది

334. విశ్వాధికా

విశ్వాధికా = సమస్తముకంటె అధికురాలు

335.వేదవేద్యా

వేదవేద్యా = వేదములచే తెలియదగినది

336.వింధ్యాచలనివాసినీ

వింధ్యాచల = వింధ్యపర్వతమునందు, నివాసినీ = వసించునది

337. విధాత్రీ

విధాత్రీ = జగత్తులను ధరించునది

338. వేదజననీ

వేదజననీ = వేదములకు తల్లి ఐనది

339. విష్ణుమాయా

విష్ణుమాయా = సర్వవ్యాపకుడగు భగవంతుని మాయ

340. విలాసినీ

విలాసినీ = విక్షేపశక్తి కలది,బ్రహ్మరంధ్రము నడ్డుపెట్టియున్నది

341. క్షేత్రస్వరూపా

క్షేత్ర = శరీరములే, స్వరూపా = స్వరూపముగా కలది

342.. క్షేత్రేశీ

క్షేత్రేశీ = శరీరములకు ప్రభువైన శంకరుని భార్య

343.క్షేత్ర క్షేత్రజ్ఞ పాలినీ

క్షేత్ర = శరీరమును, క్షేత్రజ్ఞ = జీవుని, పాలినీ = పరిపాలించునది

344.క్షయవృద్ధి వినిర్ముక్తా

క్షయవృద్ధి = వృద్ధిక్షయములు, వినిర్ముక్తా = లేనిది

345. క్షేత్రపాలసమర్చితా

క్షేత్రపాల = క్షేత్రపాలునిచే, సమర్చితా = పూజింపబడునది (క్షేత్రపాలుడు = యాగపురుషుడు)

346. విజయా

విజయా = విశేషమగు జయము కలది

347. విమలా

విమలా = అజ్ఞానరూపమగు మాలిన్యము లేనిది

348. వన్ద్యా

వన్ద్యా = నమస్కరింపదగినది.

349. వన్దారుజనవత్సలా

వన్దారు = నమస్కరించు, జన = జనులపై, వత్సలా = ప్రేమ కలది

350. వాగ్వాదినీ

వాగ్వాదినీ = వాక్కులను పలుకు దేవత

351. వామకేశీ

వామకేశీ = అందమైన జుట్టు కలది

352. వహ్నిమండలవాసినీ

వహ్నిమండలవాసినీ = వహ్నిమండలమందున్నది.

353. భక్తిమత్కల్పలతికా

భక్తిమత్కల్పలతికా = భక్తి కలవారికి కల్పలతవంటిది

354 పశుపాశవిమోచనీ

పశుపాశవిమోచనీ = అజ్ఞానులగు జీవుల బంధములను విడిపించునది

355. సంహృతాశేష పాషండా

సంహృత = సంహరింపబడిన, అశేష = సమస్త, పాషండా = పాషండులు కలది

356. సదాచార ప్రవర్తికా

సదాచార = సదాచారములు, ప్రవర్తికా = ప్రవర్తింప చేసినది

357.తాపత్రాయాగ్ని సంతప్త సమాహ్లాదన చంద్రికా

తాపత్రయ = తాపములు మూడును కలిగిన అగ్నిసంసారమనెడు అగ్నిచే, సంతప్త = తపింపబడినవారికి, సమాహ్లాదన = ఆనందము కలిగించుటయందు, చంద్రికా= వెన్నెల వంటిది

358. తరుణీ

తరుణీ = యౌవనము కలది

359.తాపసారాధ్యా

తాపసారాధ్యా = తపశ్శాలురచే ఆరాధింప దగినది

360.తనుమధ్యా

తనుమధ్యా = కృశించిన నడుము కలది

361.తమోపహా

తమోపహా = అజ్ఞానమును పోగొట్టునది

362. చితిః

చితిః = చైతన్య స్వరూపురాలు

363.తత్పదలక్ష్యార్థా

తత్పదలక్ష్యార్థా = తత్త్వమసి అను మహావాక్యమందున్న తత్ అను పదమునకు లక్ష్యమైన అర్థము కలది.

364.చిదేకరసరూపిణి

చిదేకరసరూపిణి = చైతన్యముతో ఏకమైనస్వరూపముగల ఆనందాదిధర్మములు కలది

365.స్వాత్మానందలవీభూత బ్రహ్మాద్యానంద సంతతిః

స్వాత్మానంద = తన బ్రహ్మస్వరూపానందములో, లవీభూత = లేశములుగానయిన, బ్రహ్మాది=బ్రహ్మాదుల, ఆనంద = ఆనందముల, సంతతిః = సముదాయములు కలది(దేవి యొక్క ఆనందం (బ్రహ్మానందం) ఎంత గొప్పదంటే, బ్రహ్మ, విష్ణువు వంటి గొప్ప దేవతలు పొందే ఆనందాలన్నీ కలిపినా, ఆమె ఆనందంలో ఒక చిన్న అంశం లేదా ఒక చిన్న చుక్క అంత మాత్రమే. ఆమె అనంతమైన ఆనంద స్వరూపురాలు అని, ఆమె ఆనందమే మిగిలిన వారందరి ఆనందానికి మూలం అని ఈ నామం వివరిస్తుంది.)

366. పరా

పరా = శబ్దబ్రహ్మ స్వరూపురాలు

367. ప్రత్యక్చితీరూపా

ప్రత్యక్చితీరూపా = ప్రత్యక్ చైతన్య స్వరూపురాలు (ఆమె మన అంతరాత్మగా, సమస్త ప్రపంచానికి ఆధారమైన అవ్యక్తమైన పరబ్రహ్మ తత్త్వంగా ఉన్నది. మనందరి లోపల ఉన్న చైతన్యమే ఆమె రూపం అని దీని అర్థం)

368. పశ్యంతీ

పశ్యంతీ = పశ్యంతీ వాగ్రూపురాలు(భారతీయ తాత్వికతలో వాక్కుకు నాలుగు స్థితులు ఉన్నాయి: 1. పరా , 2. పశ్యంతీ , 3. మధ్యమా , 4. వైఖరీ . పశ్యంతీ అనేది రెండవ దశ. ఇది మనం ఇంకా మాటగా పలకని ఆలోచనా రూపం).

369. పరదేవతా

పరదేవతా = శ్రేష్ఠురాలగు దేవతా స్వరూపురాలు

370. మధ్యమా

మధ్యమా = మధ్యమా వాగ్రూపురాలు(మధ్యమా అంటే మనం మనసులో అనుకునే మాట, వాక్యాలు)

371. వైఖరీరూపా

వైఖరీరూపా = మిక్కిలి కఠినమైన రూపము కలది(వైఖరీ అంటే మనం నోటితో స్పష్టంగా మాట్లాడే మాట)

372. భక్తమానస హంసికా

భక్తమానస = భక్తుల మనస్సు అనెడు సరసులో, హంసికా = హంసవలె ఉండునది

373. కామేశ్వర ప్రాణనాడీ

కామేశ్వర = కామేశ్వరునకు, ప్రాణనాడీ = జీవనాడి వంటిది

374. కృతజ్ఞ

కృతజ్ఞ = పుణ్యాపుణ్యములు రెండును తెలిసినది

375.కామపూజితా

కామపూజితా = మన్మధునిచే ఉపాసింపబడినది

376.శృంగార రస సంపూర్ణా

శృంగార = శృంగారమనెడు, రస = రసముతో, సంపూర్ణా = నిండినది ద్వాదశ దళమగు అనాహతమందున్న పూర్ణగిరి పీఠమందున్నది. అనాహత చక్రం అనేది హృదయంలో ఉండే చక్రం. దీనికి పన్నెండు దళాలు (రేకులు) ఉంటాయి.

ఈ చక్రం ప్రేమ , కరుణ , మరియు భావోద్వేగాల కేంద్రం.శృంగార రసం అనేది దివ్య ప్రేమను సూచిస్తుంది కాబట్టి, ఆమె ప్రేమకు కేంద్రమైన హృదయ స్థానంలో (అనాహత చక్రంలో) ఆనంద స్వరూపంగా, రస స్వరూపంగా కొలువై ఉన్నదని భావం.

377. జయా

జయా = జయ స్వరూపురాలు

378.జాలంధరస్థితా

జాలంధరస్థితా = జాలంధర పీఠమందున్నది(ఆమె గొంతు వద్ద ఉండే శక్తి కేంద్రంలో (విశుద్ధి చక్రంలో) కొలువై, మన సంభాషణ శక్తికి, స్వచ్ఛతకు మరియు ఆకాశ తత్త్వానికి మూలమై ఉంది.)

379.ఓడ్యాణపీఠనిలయా

ఓడ్యాణపీఠ నిలయా = ఓడ్యాణపీఠము నివాసముగ కలది . ఓడ్యాణ శక్తి పీఠంలో (ప్రస్తుతం ఒరిస్సాలోని ప్రాంతంగా లేదా యోగ సంప్రదాయంలో ఆజ్ఞా చక్రంలో) నివసిస్తుంది. ముఖ్యంగా, ఆమె మన అంతర్దృష్టి కేంద్రంలో (నుదుటి మధ్యలో) కొలువై, మన జ్ఞానానికి, ఏకాగ్రతకు మరియు ఆదేశ శక్తికి మూలమై ఉంది.

380. బిందుమండలవాసినీ

బిందుమండలవాసినీ = సర్వానందమయ చక్రమందు నివసించుచున్నది. సహస్రారమందు నివసించునది. బిందు మండలం అంటే బిందువుల సమూహం లేదా బిందువు ఉన్న వలయం/కేంద్రం. లలితా సహస్రనామాలలో, ఇది శ్రీచక్రంలో ఉండే అత్యంత లోపలి భాగం——ఆ కేంద్ర బిందువు. ఆమె సమస్త సృష్టికి కేంద్రమైన సూక్ష్మ స్థానంలో మరియు యోగుల దృష్టిలో తలపైన ఉండే సహస్రార చక్రంలో కొలువై ఉంటుంది.

381.రహోయాగ క్రమారాధ్యా

రహోయాగ క్రమారాధ్యా = అంతర పూజావిధానముచే ఆరాధింపదగినది. రహోయాగం అంటే సాధారణంగా ఆలయాలలో లేదా బహిరంగంగా చేసే పూజ కాదు, కానీ యోగం మరియు కుండలినీ సాధనల ద్వారా మనస్సులో చేసే అంతరంగా ఆరాధన.

382.రహస్తర్పణతర్పితా

రహస్తర్పణతర్పితా = అన్నిటిని చైతన్యాగ్నియందు హోమము చేయుటచే తృప్తి పొందించబడినది. సాధకుడు తనలోని సమస్త కోరికలు, అహంకారం, కర్మలను 'చైతన్యమనే అగ్ని'లో (జ్ఞాన జ్యోతిలో) అంతరంగికంగా హోమం చేసి, తనకు తాను సమర్పించుకోవడం ద్వారా అత్యంత తృప్తి పొందుతుంది. అంటే, బాహ్య పూజల కంటే జ్ఞానయోగం మరియు ఆత్మ సమర్పణ ద్వారా ఆమె అత్యంత సంతృప్తి చెందుతుంది.

383.సద్యఃప్రసాదినీ

సద్యః = వెంటనే, ప్రసాదినీ = అనుగ్రహించునది

384. విశ్వసాక్షిణీ

విశ్వసాక్షిణీ = ప్రపంచకమునకు సాక్షిగా నున్నది

385.సాక్షివర్జితా

సాక్షివర్జితా = తనకు వేరొక సాక్షి లేనిది

386.షడంగ దేవతాయుక్తా

షడంగ దేవతాయుక్తా = అంగదేవతలు ఆరుగురితో కూడినది (హృదయము, శిరస్సు, నేత్రములు, కర్ణములు, కవచము, అస్త్రము - ఇవి షడంగములు)

387.షాడ్గుణ్య పరిపూరితా

షాడ్గుణ్య పరిపూరితా = షడ్గుణ సముదాయముతో నిండియున్నది. ఈ ఆరు గుణాలు (షడ్గుణాలు) రాజనీతి శాస్త్రానికి సంబంధించినవి:

1. **సంధి (శాంతి ఒప్పందం)**
2. **విగ్రహం (యుద్ధం)**
3. **యానం (దండయాత్ర)**
4. **ఆసనం (తటస్థంగా ఉండుట)**
5. **ద్వైధీభావం (ఇద్దరితో వేరువేరుగా వ్యవహరించడం)**
6. **సమాశ్రయం (రక్షణ కోరుట)**

388. నిత్యక్లిన్నా

